ఆ పెళ్ళికి రంగరాజు రాకుండా వుంటే పెళ్ళికి వచ్చిన దగ్గర చుట్టాలూ, దూరపు చుట్టాలూ, స్నేహితులూ, సన్నిహితులూ, అందరూ బోరుకొట్టి చచ్చే వాళ్ళేమో !

నిజంగా రంగరాజు ఆ పెళ్ళికి రావటం పెళ్ళివారి అదృష్టం అనుకోవాలి మగ పెళ్ళివారింట్లో కాలుమోపిన పది నిమిషాలకే అందరిలోనూ ఒక ప్రత్యేక స్థానం అలంకరించాడంటే దానికి మూలకారణం అరుంధతి. అరుంధతి లేకపోతే, ఆ పెళ్ళికి రాకపోతే రంగరాజు ఎవ్వరికీ తెలిసేవాడు కాదు. రంగరాజు రాకపోయినా

# అరుంధతి మంచిదికాదు



అరుంధతి అందరికీ తెలిసేదే. అరుంధతి రంగరాజు వలలో పడిందనే కంటే, రంగరాజే అరుంధతి వలలో పడ్డాడనటం ఎంతైనా న్యాయం.

ఎందుకంటే రిక్షా దిగి సంచి చేత్తో పట్టుకుని ఖరీదైన దుస్తులతో, షర్టుపై జేబులోనించి బయటకు కనిపిస్తున్న పదిరూపాయల నోట్లతో గేటు తోసుకుని గృహ ప్రవేశం గావించిన రంగరాజును దుష్యంతుని శకుంతలలా వున్న ఓ పంధొమ్మిదేళ్ళ పడతి కాఫీ ఫలహారాలతో సత్కరించి, 'ఆ సంచీ ఇలా ఇవ్వండి నేను భద్ర పరు

స్తాను" అని బొరవగా అతని చేతిలోని సంచిని తీసుకుని చిలిపిగా నవ్వి అతని హృదయాన్ని గాయపరిచింది. ఏదో గారడీ చూస్తున్నట్లు స్థాణువులా నిలబడిపోయాడు రంగరాజు. ఆ తర్వాత తెలిసింది ఆ అమ్మాయి పేరు అరుంధతి అని. ఆ అమ్మాయికి తల్లిలేదని తండ్రికూడ పెళ్ళికి వచ్చాడని ఆప్తీయంగా ఎవరో చెప్పారు రంగరాజుకి

ఈ విధంగా సంచితోపాటు రంగరాజు మనసును కూడా లాగేసుకుని తన మనసుతో జాతీయం చేసింది అరుంధతి. అంతటితో ఊరుకోలేదు. అతనిని అంటి




పెట్టుకుని నీడలా తిరిగింది. కాఫీ ఫలహారాలను స్వహస్తాలతో అందించింది. (వీలుంటే తినిపించేదేమో!) రంగరాజును ఎలాంటిలోటూ రాకుండా చూసుకుంది. అతనితో మరో ఆడపిల్ల మాట్లాడకుండా తీరిక వున్నంతసేపూ తనే మాట్లాడింది. చాలా మంది రంగరాజును అనుమానంగా చూశారు తెలిసి కొందరు ఆ పిల్లకు నువ్వేమవుతావని అడిగారు. ఏమీకాను అని చెప్పాడు. నిర్మొహమాటంగా ఏ మేనత్తకొడుకో అయ్యుంటాడనుకున్న వెధవముండలు ముక్కుకీ, నోటికీ కలిపి ఒకే వేసుకున్నారు

ఆ రోజు రాత్రి పదకొండు గంటలకు గుంటూరునించి తెనాలికి ఒక టూరిస్టు బస్సు బయలుదేరింది. ఆడవాళ్ళనూ, నిలబడలేని వృద్ధ స్త్రీలను సీట్లలో కూర్చో బెట్టి మగవాళ్ళందరూ నిలవు కడ్డీలను పట్టుకుని ఊగిసలాడుతున్నారు. రంగరాజు ఒక చేత్తో కడ్డీని పట్టుకుని మరో చేతిని అరుంధతి భుజంమీదిగా పోనిచ్చి సీటు పక్కనే వున్న విండోగ్లాసును నొక్కిపెట్టి వొరగబడి నిలబడ్డాడు. బస్సు సడన్‌గా ఆగినప్పుడల్లా ఆ కుదుపుకి అరుంధతి మీద వాలిపోతూ ముసిముసిగా నవ్వు కుంటున్నాడు

ఇదంతా ప్రేక్షకుడిగా నేను చూస్తూనేవున్నాను. అరుంధతి ఏమీ ఎరగనట్లు గాలికి ఎగురుతున్న ముంగురులను వ్రేళ్ళతో సవరించుకుంటూంది. రంగరాజు దాటి పోతున్న పరిసరాలను చూస్తూ ఓరకంటితో బస్సులోని వారందరినీ గమనిస్తున్నాడు. నేను అతనిని పరీక్షగా చూడటం గమనించి కొంచెం కలవరపడి చూపును పక్కకు మరల్చాడు.

నేనూ ఓ నిలువు కడ్డీని పట్టుకొని నిల్చున్నాను. నా పక్కనే సీటు చివర ఇటుకిక్కన కూర్చుంది పెళ్ళికొడుకు చెల్లెలు సావిత్రి పదిహేడేళ్ళుంటాయి. మా ఇద్దరికీ మధ్య ఒక మాదిరి రహస్యాలు చెప్పుకునేటంతటి స్నేహముంది. నేను సావిత్రికి కొంచెం దగ్గరగా జరిగాను. 'సావిత్రీ' మెల్లగా పిల్చాను. నా వైపు తిరి గింది. బస్సు అదేదో ఊరును అప్పుడే దాటేసింది. బయట అంతా చీకటిగా వుంది. దూరంగా అక్కడా అక్కడా దీపాలు మినుకు మినుకు మంటున్నాయి. అదేదో ఊరు అయి వుండవచ్చు. 'ఏమిటి మూర్తీ' అన్నది సావిత్రి. నేను రహస్యంగా అరుంధతికి, రంగరాజుకు ఏదైనా పరిచయం ఇంతకు ముందు నించే వుందా అని అడిగాను. లేదని చెప్పింది సావిత్రి. వాళ్ళిద్దరి గురించి చెప్పాను. 'అరుంధతి ఏమంత మంచిదికాదు' అన్నది సావిత్రి. నేనేమీ మాట్లాడలేదు. అరుంధతి సావిత్రికి కొంచెం దూరపు బంధువు.

ఒంటిగంటకు బస్సు తెనాలి చేరుకుంది. అందరూ ఎవరి సామానులను వాళ్ళు విడిది ఇంట్లోకి చేరవేశారు. నిద్రకు ఆగలేని కొందరు పక్కలు పరుచుకుని అప్పటి కప్పుడే నిద్రపోయారు. కొంతమంది కుర్రకారు పేకాడుకుందాం లగ్నం టైము దాకా అన్నారు. లగ్నానికి ఇంకా మూడుగంటల టైముంది. నాకు పేకాడటం

అంత బాగా రాదు. అయినా నేను కూడా ఆటకూర్చున్నాను. మొత్తం ఆరుగు రం కలసి ఆట మొదలు పెట్టాం. రంగరాజు కూడా వున్నాడు ఈ ఆరుగుర్లో. ఎవరు ఆట కొట్టారు. రంగరాజుకు కవుంటుపడింది. జేబులు వెతికాడు డబ్బులు కనిపించలేదు. ఇప్పుడే వస్తానని వెళ్ళి ఐదు నిమిషాల్లో ఐదురూపాయల నోట్లు తీసు కొచ్చాడు. తర్వాత తెలిసింది రంగరాజు తన డబ్బును అరుంధతి దగ్గర దాచాడని. ఆ తర్వాత మొత్తంమీద రంగరాజుకే అంతో ఇంతో లాభం వచ్చింది.

పెళ్ళి ఘన వైభవంగా జరిగింది.

తెల్లవారింది. తెల్లవార్లూ నిద్రలేకపోవటంవల్ల ఫలహారాలు కానిచ్చి పదకొండు గంటలదాకా నిద్రపోయాం. నిద్రలేచి భోజనాలు గానించి మళ్ళీ పేకాట పారాయణ చేద్దామనుకుని ఏదైనా రూము ఖాళీగా వుంటుందేమోనని వెతుకుతున్నాం. చివరికి ఒక రూము ఖాళీగా వుందని కొలంబస్ అమెరికాను కనుగొన్నట్లు మాలో ఒకళను కనుక్కున్నాడు. తీరా ఆ గదిలోకి వెళ్ళి చూస్తే రంగరాజు తల నొప్పితో బాధ పడుతున్నాడు. మమ్మల్ని, మా చేతుల్లో పేకమ్క, చాపలను చూసి 'నాకు తల నొప్పిగా వుంది మీరు మరోచోట ఆడుకోండి' అన్నాడు మనం పెళ్ళికి వచ్చామోయ్ రంగరాజు! ఇక్కడ కూర్చోటానికేచోటు దొరకటం కష్టంగా వుంది. ఎట్లాగో మా అదృష్టం బాగుంది ఈ రూమైనా దొరికింది. నీకు డిస్టర్బెన్స్ లేకుండా ఆడు కుంటాములే' అని ఆ రూములలోనే ఆటకూర్చున్నాం.

ఇంకా ఆట మొదలు పెట్టలేదు.

ఇంతలో గది వాకిలి దగ్గర అరుంధతి ప్రత్యక్షమయింది. రంగరాజు ఏడుపు మొహంతో అరుంధతి వైపు చూశాడు. ఆ చూపును గ్రహించినట్లు 'ఆయనకు తల నొప్పిగా వుంది మీరు ఇంకోచోట ఆడుకోండి' అన్నది అరుంధతి.

మేము ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నాం. 'మీరు భోజనం చెయ్యండి తలనొప్పి అదే తగ్గిపోతుంది' అన్నది అరుంధతి రంగరాజుతో.

'నాకు ఆకలిగా లేదు' అన్నాడు రంగరాజు.

'ఆకలైనంతవరకు తినండి' అరుంధతి బుజ్జగిస్తున్నట్లు అన్నది.

'నేను తినను. మీరు తినిరండి' రంగరాజు.

'మీరు తినకపోతే నేనూ తినను' మంకుపట్టు పట్టింది అరుంధతి.

హాకు తగని ఆశ్చర్యమనిపించింది. కొత్తగా పెళ్ళయినవాడి పెళ్ళాంకూడా అంతగా బ్రతిమిలాడదనిపించింది.

మొత్తంమీద రంగరాజు భోజనం అయిందనిపించాడు. అరుంధతి తృప్తిగా నవ్వింది.

పేకాట అయిన తర్వాత సాయంత్రంవరకూ నిద్రపోయాను.

నిద్రలేచి మొహం కడుక్కొని ఇంటి ఎదురుగా వున్న వేప చెట్టు కింద కుర్చీ వేసుక్కూర్చున్నాను.

సావిత్రి కాఫీ ఫలహారాలతో నా దగ్గరకు వచ్చింది.

'అరుంధతి ఇందాక ఏం చేసిందనుకున్నావ్'

'ఏం చేసింది?' ఆసక్తిగా అడిగింది సావిత్రి.

అరుంధతి రంగరాజును భోజనానికి రమ్మని బ్రతిమిలాడటం గురించి చెప్పాను. అంతా విని 'అరుంధతి రంగరాజుని పెళ్ళి చేసుకుంటుందిట' అన్నది సావిత్రి.

'మరి రంగరాజు ఒప్పుకున్నాడా' అడిగేను.

'ఒప్పుకున్నాడట' నవ్వుతూంటూ ప్లేటు, గ్లాసు తీసుకెళ్ళింది సావిత్రి.

సావిత్రి వెళ్ళిన కొంచెం సేపటికి 'మీరిక్కడ కూర్చున్నారా' అంటూ వచ్చారు రంగరాజు. 'చీకటి పడినాక అలా బజారుకు వెళదామా' అడిగాడు. 'అలాగే' అన్నాను. ఇంతలో ఎవరో ఒకాయన నలభైయేళ్ళుండవచ్చు రంగరాజు దగ్గరగా వచ్చి 'అరుంధతి రమ్మంటుంది' అని చెప్పాడు. 'మళ్ళీ వస్తాను' అంటూ వెళ్ళిపోయాడు.

పది నిమిషాల తర్వాత తిరిగి వచ్చి 'ఇప్పుడు నన్ను పిలుచుకెళ్ళినది ఎవరో తెలుసా' అని అడిగాడు నవ్వుతూ. 'తెలీదు' అన్నాను 'అరుంధతి తండ్రి' అన్నాడు 'నిజంగానా' అన్నాను ఆశ్చర్యంగా నోరు తెరచి, అవును. ఆయన అరుంధతి తండ్రి. ఒకప్పుడు బాగా బ్రతికాడుట. ఇప్పుడాయన అప్పటిలా బ్రతకలేక పోతున్నాడట. అయినా బ్రతకాలని ప్రయత్నం చేస్తున్నట్టుంది. ఆయన బాగా బ్రతికినరోజుల్లో తాగే అలవాటుందిట. ఆయన బ్రతుకు మారినా అలవాటు

మారలేదుట. చేతిలో డబ్బుల్లేవు. నన్నడిగాడు. ఇరవైరూపాయలు ఇచ్చివస్తున్నాను. చెప్పాడు రంగరాజు.

నమ్మలేక పోయాను. అరుంధతి తండ్రి పెళ్ళిద్దరి విషయం తెలిసి కూడా వూరుకున్నాడా! పైగా తాగడానికి రంగరాజునే డబ్బులడగటమా! లోకంలో ఇటువంటి తండ్రులుకూడా వుంటారని అప్పటి వరకూ నాకు తెలీదు.

'అన్నట్టు చెప్పటం మరిచాను. నేను మీతో పాటు బజారుకు రావటంలేదు. అరుంధతి సినిమాకు వెడదామంది' అంటూ వెళ్ళిపోయాడు రంగరాజు.

ఆ సాయంత్రం మొదటి ఆటకు వెళ్ళారు అరుంధతీ రంగరాజులు ఏదో సినిమాకి.

ఆ రాత్రి ఒంటిగంటకు బయల్దేరి గుంటూరు వచ్చేశాము. రంగరాజుతో కూడా వెళుతున్నానని చెప్పి ఇంటికి వచ్చేశాను. నేను పెళ్ళివారికి దూరపు బంధువునీ కాను, దగ్గరి బంధువునీ కాను. కేవలం ఫామిలీ ఫ్రెండుని.

తర్వాత కూడా గుంటూరు పట్టణ వీధుల్లో రంగరాజు అరుంధతి రిక్షాలో తిరగటం చాలా సార్లు చూశాను. ఇద్దరూ పెళ్ళిచేసుకున్నారేమో అనుకున్నాను. చేసుకోలేదని తర్వాత తెలిసింది. ఒక రోజు జిన్నాటవరు సెంటర్లో పోతూ కనిపించాడు రంగరాజు. నన్నుచూసి పలకరించాడు. ఇద్దరం ఒక హోటల్లో దూరాం.

కాఫీకి ఆర్డరిచ్చాను.

సర్వరు తెచ్చిన కాఫీ బాగా వేడిగావుంది. రంగరాజు ఊదుకుంటూ తాగుతున్నాడు.

'మీరు అరుంధతిని పెళ్ళిచేసుకున్నారా' అడిగాను.

'ఎవరు చెప్పారు' అన్నాడు.

'ఎవరూ చెప్పలేదు. నేనే అడుగుతున్నాను'

'దాన్నెవరు చేసుకుంటాడు' అన్నాడు ఖాళీ కప్పు టేబుల్‌మీద పెడుతూ.

'మరి యిన్నాళ్ళూ ఆ అమ్మాయితో తిరిగి పెళ్ళిచేసుకోకపోతే మోసంచేసినట్లు కాదా' అడిగాను.

(మిగతా 61వ పేజీలో)

(57వ పేజీ తరువాయి)

'అయితే మనతో తిరిగిన వారందరినీ మనం పెళ్ళి చేసుకోగలమా' అన్నాడు.

'అంటే' అన్నాను నేను అర్థం కానట్లు.

'ఇంతకు ముందు నేను' చాలామందితో తిరిగాను. అట్లాగే అరుంధతికూడా చాలామందితో తిరిగింది. అరుంధతితో తిరిగిన మగవాళ్ళలో నేనొకడిని నాతో తిరిగిన ఆడవాళ్ళలో అరుంధతి ఒక మనిషి. అరుంధతి అంత మందితో తిరిగినప్పుడు నేనే ఎందుకు చేసుకోవాలి' అన్నాడు.

రంగరాజు ఇంత తెలివిగలవాడని అప్పటివరకూ ఊహించలేకపోయాను. 'మరి అరుంధతి మిమ్మల్ని పెళ్ళిచేసుకోవాలనుకుంటుందిగదా' అడిగాను.

'అదికూడా అబద్ధమే. నిజంగా తను పెళ్ళి చేసుకోవాలనుకున్న ఏ మగాడితోనూ ఏ ఆడదీ అంత చనువుగా తిరిగి ఆడిగినప్పుడల్లా అర్పించదు. ఆ తర్వాత తనని మోసంచేస్తే అనే అనుమానం వస్తుంది. అటువంటి అనుమానం రాకుండా వుండటానికి ఇది మన పూర్వీకుల తరం కాదు. మన తరం. ప్రస్తుతం మన తరంలో జరుగుతున్న మోసాలు మీకు తెలీనవికాదు. అరుంధతికి కూడా ఇటువంటి మోసాలు తెలీకుండా వుండటానికి అరుంధతి అమాయకురాలు కాదు. తనని నేను ఎలాగూ పెళ్ళి చేసుకోనని, చేసుకోకపోయినా తను నష్టపోయేది ఏమీలేదని, నా దగ్గర డబ్బున్నంతవరకు నేను తన కోర్కెలు తీరుస్తానని అరుంధతి నాతో తిరిగింది. చూసిన వాళ్ళకు బాగుండదని తనని నేను పెళ్ళి చేసుకోబోతున్నానని చెప్పివుండవచ్చు. నా దగ్గర అరుంధతి ఎప్పుడూ పెళ్ళి ప్రస్తావన తీసుకురాలేదు. అన్నట్లు మీకీ విషయం తెలీదేమో! అరుంధతి కొన్నాళ్ళలో తల్లి కాబోతుంది. ఆ మాట చెప్పేటప్పుడూ అతనూ ఎలాగూ ఫీలవలేదు.

మళ్ళీ తనే అన్నాడు 'ఈ కారణాన్ని అనరాగా తీసుకుని అరుంధతి తండ్రి బాగా లాభించాడు.

'అంతే' అన్నాను.

'ఏముంది. ఏమీలేదు. అరుంధతితో తిరిగిన ప్రతి మగవారి దగ్గరకు వెళ్ళి తన కూతుర్ని మోసం చెయ్యవద్దనీ, అది కడుపుతో వుందనీ, దాన్ని పెళ్ళిచేసుకోమని అడిగాడు. ఎవ్వరూ అరుంధతిని పెళ్ళిచేసుకోరని ఆయనకు తెలుసు. అయినా అడిగాడు. ఎవ్వరూ అందుకు ఒప్పుకోలేదు. తలా ఒక వంద, యాభై ఆయన చేతిలో పెట్టారు. నా దగ్గరకూ వచ్చాడు. ఆయనను చూస్తే జాలేసింది. ఆల వాట్లకు బానిసగా మారి కన్నకూతుర్నే ఎరగా వుంచి తన కోరికలను తీర్చుకుంటున్న మనిషి. అలాంటి వాళ్ళను ఏం చెయ్యాలో అర్థంకాదు. నిజంగా అరుంధతి అమాయకురాలైతే పెళ్ళిచేసుకునేవాడినేమో! కాని అరుంధతి తెలివిగలది. అందుకు నేను ఆమెను చేసుకోదల్చుకోలేదు. నేనే కాదు. అరుంధతిని ఏ మగాడు పెళ్ళిచేసుకుంటాడు? కన్న తండ్రే తన సుఖంకోసం, ఆనందంకోసం కూతురు పతనానికి కారకుడౌతున్న ఈ సంఘంలో ఇటువంటి అరుంధతులందరినీ పెళ్ళిచేసుకుని ఈ సంఘాన్ని ఉద్ధరించాల్సిన అవసరం నాకేం పట్టింది. అంతేనంటారా?" నిలదీసి అడిగాడు రంగరాజు.

రంగరాజు మాటల్లో నిజమున్నట్లే తోచింది. అందుకే నేనేమీ మాట్లాడలేకపోయాను.

---

తల్లి : నాయనా, పిల్లలకి ఫొటో తియ్యడానికెంత తీసుకొంటావు.

ఫోటోగ్రా: ఐదురూపాయలు డజను

తల్లి : అయితే నాకు కొంత టైమివ్వు; ప్రస్తుతం నాకు పదిమందే!